ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10-12.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ లో కృత్రిమ మేధస్సు అభివృద్ధి కోసం 1 ,750 కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు Microsoft సంస్థ ప్రకటించింది.

2. వందేమాతరం గేయం మన దేశంలో సాంస్కృతిక జాతీయతా వాదాన్ని మేల్కొలిపిందని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు.

3. ఈ శీతాకాలంలో నడిపే విమానసేవలను 10 శాతం మేరకు తగ్గించుకోవాలని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ ఇండిగో సంస్థను ఆదేశించింది.

4. సౌత్ ఆఫ్రికాతో కటక్ లో నిన్న జరిగిన మొదటి టీ 20 క్రికెట్ మ్యాచ్ లో భారత్ 101 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NADELLA-MS INVESTMENT**:

భారత్లో కృత్రిమ మేధస్ అభివృద్ధి కోసం 1,750 కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రకటించింది. దేశంలో కృత్రిమ మేధస్సు భవిష్యత్తుకు సంబంధించి మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల పెంపుదల కోసం ఈ నిధులను వెచ్చించనున్నట్లు మైక్రోసాఫ్ట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సత్య నాదెళ్ల నిన్న ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలుసుకున్న అనంతరం ఆయన సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం తెలియచేస్తూ... ఏషియాలో ఇది అతి పెద్ద పెట్టుబడి అని తెలియజేశారు. భారతదేశంలో కృత్రిమ మేధస్సుకి సంబంధించి భవిష్యత్తులో మౌలిక సదుపాయాల కల్పన, స్వావలంబన నైపుణ్యాల అభివృద్ధి కోసం ఈ పెట్టుబడి పెడతామని వెల్లడించారు. 2026 నుంచి 2029 వరకు నాలుగేళ్ల పాటు జనాభా ప్రాతిపదికగా కృత్రిమ మేధస్సు

వ్యాప్తి కోసం మైక్రోసాఫ్ట్ సంస్థ ఈ నిధులను ఖర్చు చేస్తుందని ఒక ప్రకటనలో తెలియజేశారు. అంతకుముందు ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 300 కోట్ల డాలర్ల పెట్టుబడికి అదనంగా ఈ తాజా పెట్టుబడి గురించిన ప్రకటన చేశారు.

**NSD**

**PM- SATYA NADELLA**:

ఏషియాలోనే అతి పెద్ద పెట్టుబడిని మనదశంలో మైక్రోసాఫ్ట్ పెట్టనుందన్న ప్రకటన పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. కృత్రిమ మేధస్సు రంగంలో భారత్ నాయకత్వం గురించి ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనదేశంలో యువజనులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని మెరుగైన భవిష్యత్తు కోసం కృత్రిమ మేధస్సు శక్తిని ఉపయోగించుకుంటారని, సృజనాత్మక పరిష్కారాలు కనుగొంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార, సాంకేతిక పరిజ్ఞాన మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న  మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లను కలుసుకున్నారు. కృత్రిమ మేధస్సును ప్రజా శ్రేయస్సు కోసం ఏ విధంగా వినియోగించాలో డేటా స్వావలంబన సార్వభౌమాధికారానికి ఉపయోగించాలని తాము చర్చించినట్లు ఆయన తెలియజేశారు. మన దేశం విశ్వసనీయమైన భౌగోళిక సాంకేతిక పరిజ్ఞాన భాగస్వామిగా ఆవిర్భవించిన విషయాన్ని మైక్రోసాఫ్ట్ చేస్తున్న ఈ పెట్టుబడి ప్రతిఫలిస్తోందని వైష్ణవ్ పేర్కొన్నారు.

**NSD**

**MORN. VAISHNAV- SATYA NADELLA**:

కాగ్నిజెంట్ సంస్థ సీఈఓ రవికుమార్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ వారియర్ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నిన్న కలుసుకున్నారు. మన దేశంలో భవిష్యత్ అవసరాలు తీర్చే సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాల కోసం తన భాగస్వామ్యాన్ని కొనసాగించడం పట్ల ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు.

**NSD**

**VAISHNAV- INTEL**:

ఇంటెల్ సంస్థ సీఈవో లిప్ బూ టాన్ ని కూడా కేంద్ర ఐటి మంత్రి అశ్విని వైష్ణవ కలుసుకున్నారు. ఇంటెల్ భారత్ సెమీ కండక్టర్ ప్రస్థానంలో భాగస్వామిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. టాటా

సంస్థతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్న ఇంటెల్ సంస్థ మనదేశంలో సిలికాన్ కంప్యూటర్ వ్యవస్థకు తోడ్పాటు అందించనుంది.

**NSD**

**VANDE MATHARAM – AMITH SHAH**

వందేమాతర గేయం మనదేశంలో సాంస్కృతిక జాతీయత వాదాన్ని మేల్కొలిపిందని స్వాతంత్ర సంగ్రామం సమయంలో ఆ గేయానికి ఉన్న ప్రాముఖ్యత ఇప్పటికీ కొనసాగుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. వందేమాతరం గేయం 150 వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో చర్చను ప్రారంభిస్తూ అమిత్ షా... వికసిత్ భారత దిశలో భారత్ కొనసాగిస్తున్న ప్రస్థానానికి ఈ గేయం ఒక ముఖ్యమైన స్ఫూర్తి కానున్నదని చెప్పారు.

**S/B-AMIT SHAH**

**NSD**

**PM SURYA GHAR**:

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఆవాస రంగంలో ఇంత వరకు ఇంటి పైకప్పుల ద్వారా 7075 మెగా పట్ల సౌరశక్తి ఉత్పాదన జరిపినట్లు ప్రభుత్వం తెలియజేసింది. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో నూతన పునర్వినియోగ ఇంధన మంత్రి శ్రీపాద యశో నాయక్ మాట్లాడుతూ ... ఈ పథకం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరానికి 75 వేల కోట్ల రూపాయల ఖర్చుతో ఆవాస రంగంలో కోటి ఇళ్ల కప్పుల పైన సౌర విద్యుత్ పరికరాలు అమరుస్తారని తెలియజేశారు . గుజరాత్ లో అత్యధికంగా ఇంటి పైకప్పు నుంచి సౌరశక్తి ఉత్పాదన ప్రారంభమైందని ఆయన తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించిన జాతీయ పోర్టల్ పై దరఖాస్తు చేసుకోవడం ద్వారా స్థానిక డిస్కం లో విద్యుత్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందవచ్చునని ఆయన తెలియజేశారు. ఇంత వరకు జాతీయ పోర్టల్ పై 53½ లక్షల దరఖాస్తులు అందాయని ఆయన తెలియజేశారు.

**NSD**

**EVE. LS-DISCUSSION ELECTIONS:**

ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో నిన్న చర్చ జరిగింది. చర్చలో జోక్యం చేసుకుంటూ న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కాంగ్రెస్ పాలనలో ఎన్నికల ఓటర్ల జాబితా సవరణను అనేకమార్లు చేపట్టారని అయితే ఈ సమయంలో ఈ కసరత్తు పైన ప్రతిపక్షం ప్రశ్నలు లేవనెత్తుతోందని అన్నారు.

BYTE - ARJUN RAM MEGHWAL

మనదేశంలో ఓటింగ్ వ్యవస్థ అత్యుత్తమంగా పనిచేస్తుందని స్వాతంత్రం నాటి నుంచి ప్రతి ఒక్కరికి సమాన ఓటింగ్ హక్కులు ఉన్నాయని ఆయన చెప్పారు . నరేంద్ర మోడీ ప్రభుత్వం నారీ శక్తి వందన అధినియం నిబంధనలను ఆమోదించడం ద్వారా లోక్‌సభ , రాష్ట్ర శాసనసభలు ఢిల్లీ శాసనసభలో మొత్తం సీట్లలో మూడో వంతు మహిళలకు కేటాయించారని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు మాట్లాడుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాలో డూప్లికేట్ ఓటర్ల అంశాన్ని ప్రస్తావించారు. బీహార్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పైన ఎన్నికల కమిషన్ను ప్రశ్నిస్తూ ఆయన 1,20,000 డూప్లికేట్ ఫోటోలు ఓటర్ల జాబితాలో ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలో భాగంగా అన్ని పార్టీలకు నెల రోజులకు ముందుగా ఓటర్ లిస్టులను అందించాలని , సిసిటీవీ ఫుటేజ్ ను ధ్వంసం చేసేందుకు అనుమతించే చట్టాన్ని ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

**NSD**

**MORN. DGCA-INDIGO DIRECTIVE**:

ఈ శీతాకాలంలో నడపనున్న విమాన సేవలో 10% మేరకు తగ్గుదల పాటించాలని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ ఇండిగో సంస్థను ఆదేశించింది. వివిధ మార్గాల్లో విమాన సేవలలో పది శాతం తగ్గించాలని ముందు నిర్ధారించిన ప్రకారం విమానయాన సంస్థ సమర్థవంతంగా విమాన సేవలు నిర్వహించలేకపోతుందని డీజీసీఏ పేర్కొంది . ఈ ఏడాది నవంబర్లో ఇండిగో కు 64 వేల 346 విమానాలు నడిపేందుకు ఆమోదం తెలియచేయగా , 59 వేల 438 విమానాలు మాత్రమే నడపగలిగిందని 951 విమాన సేవలు రద్దు చేసిందని డిజెసిఏ పేర్కొంది. శీతాకాలా నికి సంబంధించి 403 విమానాలు అదనంగా నడిపేందుకు అనుమతి ఇచ్చినప్పటికీ ఇండిగో కేవలం 344 విమానాలు మాత్రమే నవంబర్లో నడపగలిగింది . ఈరోజు సాయంత్రం ఐదు గంటలకల్లా సవరించిన విమాన సేవల షెడ్యూల్ను తనకు సమర్పించాలని కూడా నియంత్రణ సంస్థ అయిన డీజెసిఏ ఆదేచింది

**NSD**

**NT. IND VS SA T20**:

సౌతాఫ్రికాతో కటక్ లో నిన్న జరిగిన మొదటి టీ 20 క్రికెట్ మ్యాచ్ లో భారత్ 101 పరుగుల తేడాతో విజయం సాధించింది. 176 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో సౌతాఫ్రికా 74 పరుగులకే ఆలౌట్ అయింది. Arshdeep Singh, Jaspreet Bumrah Varun Chakravarthy, Axar Patel తలో రెండు వికెట్లు తీసుకున్నారు. రెండో మ్యాచ్ రేపు చండీగఢ్ లో జరుగుతుంది.

**NSD**

**MORN. WOMEN'S HOCKEY**:

FIH హాకీ జూనియర్ వుమెన్స్ వరల్డ్ కప్ 2025 పోటీలో మన దేశం ఉరుగ్వేని 3-1 షూటౌట్ తో ఓడించింది. Santiagoలో నిన్న రాత్రి ఈ మ్యాచ్ జరిగింది.

**NSD**

**NADELLA-MS INVESTMENT**: Global software powerhouse Microsoft has pledged the investment of 17.5 billion US dollars, in India to help build infrastructure, skills, and sovereign capabilities for AI future in the country. Micrsoft CEO Satya Nadella informed this in a social media post after meeting Prime Minister Narendra Modi yesterday. He said on social media that to support the India's ambitions, Microsoft is committing its largest investment ever in Asia. He said, the commitment is to help build the infrastructure, skills, and sovereign capabilities needed for India’s AI-first future. Microsoft said, in a statement that the company plans to invest 17.5 billion US dollars in India over the next four years from 2026 to 2029 to drive AI diffusion at a population scale. The software giant said, the latest investment commitment comes on top of Microsoft’s earlier commitment of 3 billion US dollars announced in January this year.

**PM- SATYA NADELLA**: Prime Minister Narendra Modi has welcomed Microsoft’s Largest-Ever investment in Asia and expressed optimism about India’s leadership in Artificial Intelligence. Responding to Microsoft Chairman and CEO Satya Nadella's post on social media the Prime Minister said, when it comes to AI, the world is optimistic about India. He added that he expressed happiness to see India being the place where Microsoft will make its largest-ever investment. He further said that the youth of the

nation will harness this opportunity to innovate and leverage the power of AI for a better planet.

**MORN. VAISHNAV- SATYA NADELLA**: Union Electronics and Information Technology Minister Ashwini Vaishnaw met Microsoft CEO Satya Nadella yesterday. In a social media post, he said, they discussed the use of AI for public good, frontier technologies and data sovereignty. The Minister highlighted that Microsoft's landmark investment reflects India's rise as a reliable global technology partner. Mr Vaishnaw added that the partnership will drive the country's leap from digital to AI public infrastructure.

**PM-COGNIZANT**: Prime Minister Narendra Modi has welcomed Cognizant's continued partnership in futuristic sectors in the country. In a social media post, The Prime minister informed that today met Cognizant CEO Ravi Kumar S and Chairman and Managing Director Rajesh Varrier. Mr Modi added that country's youth focus on AI and skilling sets the tone for a vibrant collaboration ahead.

**VAISHNAV- INTEL**: Union Electronics and Information Technology Minister today met with Intel CEO Lip-Bu Tan. In a social media post he said Intel is committed to be a part of Bharat's semiconductor journey. He added Intel has entered into a strategic alliance with Tata to support nation's silicon and compute ecosystem.

Union Home Minister Amit Shah yesterday said Vande Mataram was the mantra that awakened India's cultural nationalism and remains as relevant today as it was during the freedom struggle. Initiating the discussion on the 150th Anniversary of Song Vande Mataram in the Rajya Sabha, Mr Shah stressed that the song will remain relevant in nation's journey towards Viksit Bharat. **[S/B-AMIT SHAH-SI-27 SECS]**

**<><><>**

**MORN. DGCA-INDIGO DIRECTIVE**

The Directorate General of Civil Aviation, DGCA has directed IndiGo to reduce its Winter Schedule 2025 operations by 10 per cent across sectors, citing significant flight disruptions and the airline's inability to efficiently operate the approved schedule. The airline watchdog said in a

notice that IndiGo was approved for 64 thousand 346 flights in November this year but it operated 59 thousand 438 flights and recorded 951 cancellations. Despite being allowed a 6 percent schedule enhancement with 403 aircraft for the season, IndiGo deployed only 344 aircraft in November. The DGCA asked Indigo to to submit a revised schedule by 5 PM today.

**NT. IND VS SA T20**

In Men's Cricket, India defeated South Africa by 101 runs in the first game of the five-match T20 series at Barabati Stadium in Cuttack, Odisha tonight. Chasing a target of 176, the visitors were bowled out for 74 runs, with Indian bowlers delivering a disciplined performance. For India Arshdeep Singh, Jaspreet Bumrah Varun Chakravarthy and Axar Patel took 2 wickets each. Earlier, India posted 175 runs in the stipulated 20 overs with a blazing 59 off 28 balls knock by Hardik Pandya.**Hardik Pandya has been declared PLAYER OF THE MATCH'.**

**India and South Africa will play their secod match on thursday at Maharaja Yadavindra Singh International Cricket Stadium, Mullanpur, New Chandigarh at 7 pm Indian time.**

**MORN. WOMEN'S HOCKEY**

In Hockey, India defeated Uruguay 3-1 in a shootout after an intense 1-1 draw in their 9/12 qualification match at the FIH Hockey Junior Women's World Cup 2025 in Santiago, last night.